# ★ సమయస్ఫూర్తి ★

★

"ఏమండోయి"....

"ఇదిగో" . .

"మిమ్మల్నేనండీ"....

"అబ్బా మీకోసం ఎవరో వచ్చారులేవండీ"

"ఇంత మొద్దునిద్దరయితే ఎలాగండీ, సాయంత్రము సినిమాకెడదాము యీ వాళ ఆదివారం గనక అని చెప్పేరే! మరి మధ్యాహ్నం పన్నెండు గంటలకు భోంచేసి పట్టుపంచయినా విప్పకుండా పడుకున్నారాయెను, అప్పుడే నాల్గు దాటింది, మీకోసం ఎవరో స్నేహితులు వచ్చేరుకూడానూ, యీ మంచం ఎత్తేసెయ్యాలి యీ గదితుడుచి వేసుకొని తలదువ్వుకు ముస్తాబవద్దూ? లేవండి" అని మా ఆవిడ నన్ను లేపేటప్పటికి సినిమా సంగతి జ్ఞాపకంవచ్చి చటుక్కున లేచాను.

క్రిందకువెళ్ళి ముఖం సబ్బుతో తోముకొని మేడమీదకు వచ్చి తెల్లటి బట్టలు కట్టుకొని తల దువ్వుకుంటున్నా, తలదువ్వుకొనేటప్పటికి లలిత అప్పుడే సబ్బుపెట్టె పట్టుకెడుతోంది. టాయిలెట్ అవ్వడానికి చటుక్కున లలితను దగ్గరకు పిలచి యిలా అడిగాను.

"ఎవరు లలితా నాకోసంవస్త"

"ఏమో నాకేం తెలుసునండీ .... మూర్తిగారు ఇంట్లో వున్నారా అని అడిగేరు, ఉన్నారని చెప్పేను. అయితే మీ కోసం ఎవరో స్నేహితులు వచ్చేరని చెప్పండి" అన్నాడు. అలా కుర్చీలో కూర్చొండి మేడమీదకెళ్ళి పిలుస్తానని చెప్పేను, వచ్చి లేపాను" అంది సహజమయిన హాస్య ధోరణిలో.

"మనిషి ఎలావున్నాడే"

"అబ్బా ఏమిటి బాబూ ఈ ప్రశ్నలన్నీ. సన్నగా పొడుగ్గా వున్నారు. గ్లాస్కో పంచకట్టుకొని, మల్లులాల్చీ తొడుక్కొని కళ్ళజోడు పెట్టుకొని వచ్చారు"

"తన పేరేమయినా చెప్పాడా?"

"ఆ మరచిపోయానండోయి. మీ పేరేమని అడిగితే గౌరీపతి అని చెప్పేరండీ" అని రివ్వున పరుగెత్తిపోయింది కిందకి

గౌరీపతి అని చేప్పేటప్పటికి నాగుండెల్లో రాయిపడ్డట్టయింది. గౌరీపతి ఎవడా అని ఆలోచించడం మొదలెట్టాను. నా స్నేహితులలో గౌరీపతి వీడొక్కడేగా. ఆరీ వీడి దుంపతెగ, ఈవాళ్టికి మా యింట్లో తిష్టవేసేలాగున్నాడు. ఈ రోజుతో బియ్యంసరి పెధవ బి ఎ, ప్యాసయి కూడా రేషన్‌షాపు దగ్గర క్యూ సిస్టంలో నిలబడాలి. అన్ని కష్టాలుపడితే ఇచ్చేవి ముక్కిపోయిన, ఎఱ్ఱబియ్యం. అవి లేకపోతే (బ్లాక్ మార్కెట్) అంధకార విపణి మార్గాలు ఉండనే వున్నాయిగా...

అసలీ గౌరీపతిగాడి సంగతినాకు మొన్ననే తెలిసింది, ఏదో పెద్ద పనున్నట్లు స్నేహితులున్న వూళ్ళోకిరావడం, వాళ్ళయింట్లో ఓనాల్గు రోజులు మకాం పెయ్యడం జరుగుతూంది. పాపం మొహమాటంగల స్నేహితులు వాణ్ణి ఎలా పొమ్మంటారు? ఈ సంగతినాకు మొన్న శాస్త్రి రాసిన వుత్తరంవల్ల తెలిసింది. రాజమండ్రీలో ఏదోచిన్న వుద్యోగం చేసికుంటున్నవాడింటికెళ్ళి నాల్గరో

జులు మకాంవేశాడట, పాపం! ఏంచేస్తాడు? మొహమాటంవల్ల ఏమీ అనలేకపోయాడు అందు చేత శాస్త్రి నాకు మొట్టమొదట హెచ్చరిక చేయనే చేసాడు, ఈసారి నీ దగ్గరకువస్తే ఏదో ఒక సాకు చెప్పి మర్యాదగా సాగనంపెయ్యమని. సరే ఏదో ఒక యుక్తిచేత వీణ్ణి సాగనంపెయ్యాలని మేడమీదనుండి క్రింది హాల్లోకి వచ్చాను. ఆయన గారు కుర్చీలో బయిఠాయించి ఎదురుటేబిల్ మీద నున్న, హిందూ, పేజీలు తిప్పేస్తున్నాడు.

"ఎప్పుడొచ్చావురా గౌరీపతీ".

"ప్రొద్దున తొమ్మిదిగంటల బండిలోంచి దిగానురా,

"ఏంపనిమీద వచ్చావురా ఈ టౌన్‌లోకి, అంతదూరంనుంచి. "ఈ వూళ్ళో మా మేనమామ నెరుగుదువుగదా సీతారామ్మూర్తిగారు"

"ఆ, ఏ సీతారామ్మూర్తిగారురా."

"ఓరి, సీతారామ్మూర్తిగారి నెరగవుట్రా.... గిడుగు సీతారామ్మూర్తిగారు.... ఈ వూళ్లో ఇన్‌కంటాక్స్ ఆఫీసు హెడ్‌క్లర్క్". "అలాగా నాకు తెలియదులే" అన్నాను. నేను ఇన్‌కంటాక్స్ ఆఫీసులోనే పనిచేస్తున్నట్టు. వాడు చెప్పేవది వట్టి కోత అని నేను కనిపెట్టేశానని వాడికి తెలియదు. వినేవాడికి ఓపిక ఉండాలిగాని కోతలలో ఉత్తర కుమారునివంటి వాడు మా గౌరీపతి"

"ఆయనకోకుమార్తె వుందిలే. ఈ వూళ్ళోనే పోర్తుఫారంచదువుతోంది. పేరు సరోజని. మా అమ్మ చచ్చిపోతూ చచ్చిపోతూ మామయ్యతో మా గౌరీపతికి మీ సరోజని నిచ్చి తప్పక పెళ్లి చెయ్యాలి. వాడిభారం అంతా నీదే సుమా అని చెప్పి ఈ ఇహలోకాన్ని విడిచివెళ్ళింది'' అని కొంచెం విచారంగా చెప్పాడు.

"ఊహూ!''

''మా మామయ్య నేను పరీక్షలో ప్యాస య్యానని తెలియగనే చాల సంతోషించి నాకు తన ఆఫీసులో వుద్యోగం యిప్పిస్తానని • వ- వూరు వచ్చెయ్యమనీ ఉత్తరం వ్రాసేడు."

నిజంగా వాడు పరీక్షలో తప్పాడు అన నాతో చదివేటప్పుడు తప్పాడు తర్వాత రెండ సెప్టెంబర్ను చదివి చూశాడు రెండిటిలో కృత ర్థుడవలేదు. అహా, ఈ నాడు భోజనంకోసం ఇలాటివాళ్ళు ఎన్నికపట నాటకాలు ఆడవల వస్తోంది అనుకొన్నాను. వాడినంబరు నాకు తె యదనుకున్నాడు. శాస్త్రినాకు చెప్పనేచెప్పాడ వాడి పరీక్ష ఫలితాలు.

"పరీక్ష ప్యాసయినట్టు వుత్తరం వ్రాయ దేంరా''

"ఏదో తొందరపనులచేత వ్రాయలేకపో యాను గాని అసలు సంగతి వినరా'' అన్నాడ అసలు గ్రంథంలోకి ఉపక్రమిస్తూ,

"వింటున్నాను చెప్పు"

"నేను తొమ్మిదింటికి బండిదిగి వచ్చేసరి వాళ్ళున్న యిల్లు తాళం వేసుంది'' అన్నాడ అమాంతంగా ఇంకే నా గుండెల్లో బండరాయ పడిపోయింది. ఉపాయం ఆలోచించేస్తున్నాను.

''పాపం ఏవూరేనా వెళ్ళేరు గాబోలును' అన్నాను. నేను వెళ్ళి ఆ యింట్లో అద్దెకున్న ప్రక్కవారివద్దకు వెళ్ళేటప్పటికి వారు నన్ను సకల మర్యాదలు చేశారు. మా మేనమామ ఇర గురుగా కూతురుతో సహా గుంటూరు వెళ్ళా డట బంధువులింట్లో పెళ్ళిట, వెళ్ళకపోతే బాగుండదుగనక వెళ్ళేరు.

"అవును మరి బంధువులు పిలిస్తే వెళ్ళక పోతే బావుంటుందా మరి"

"వెళ్లేటప్పుడు అద్దెకున్నవారిలో మా అల్లుడు వస్తాడు, నేను మూడురోజులలో వస్తాను, వచ్చే దాక మీ యింట్లో భోజనాది సదుపాయాలు చూ డండి, అని చెప్పేడు.

"అవును మరి నువ్వు వస్తావని ముందరే తెలుసునుగా,''

"ఆ అద్దెకున్నవాళ్ళు చాలు మంచివారురా, తమ స్వంత క్రొత్త అల్లుడులా మర్యాదచేసారు. నా బెడ్డింగుపెట్టి వగయిరా అన్నీవాళ్ళింట్లోనే పెట్టేన్రా, కాని వాళ్ళింట్లో వుండడం నాకు సిగ్గు కాదురా'' అన్నాడు మా యింట్లో వుండమని నేనంటానని.

"అవును క్రొత్తవాళ్ళింట్లో ఉండడం సిగ్గే మరి" అని అన్నాను "అంచేత మీ యింట్లో వుండి మీకు శ్రమ్మయివ్వడమెందుకు ఈ వూళ్ళో నాకు వెయ్యిమంది స్నేహితులున్నారు, అనిచెప్ప వచ్చానురా"

"అవున్రా, నీకేంరా! ఈ వూళ్ళో వెయ్యి మంది స్నేహితులున్నారు! అయినా ముక్కూ మొహం ఎరగని క్రొత్తవాళ్ళింట్లో వుంటావేమి ట్రా" అన్నాను వాడితో ఏకీభవిస్తున్నట్లు.

మనస్సులో మాత్రం వీణ్ణి ఎలాగ దాటించనా అని ఆలోచిస్తూన్నాను. ఉపాయాలేవీ స్ఫురింప బడంలేదు. ఒకవైపున జాలీ కలుగుతోంది. పాపం, ఉద్యోగంలేక ఎంత ఇబ్బందిపడుతున్నాడు ? ఈ ప్లానుకోసం ఎంతసేపు ఆలోచించాడో ? పోనీ ఉండమన్నా బియ్యం ఏవీ వుండమంటానికి...అందరూ ఆయన చూడండి బి.ఏ. ప్యాసయినార్ట ఎంత నెమ్మదస్తులో... సుఖంగా గుట్టుగా కాలక్షేపం చేస్తున్నారు భార్యాభర్తలు చిలకాగోరింకల్లా వుంటారు. వాళ్ళ సంసారం స్వర్గధామమండీ అంటారుగాని ఇంట్లో రోజుకు ఒక్కపూటే ముక్కిపోయిన బియ్యం తోంచేస్తూ తినలేక చచ్చిపోతున్నామని వాళ్ళకేం తెలుసు ? ఉద్యోగం చేస్తున్నాను. బి. ఎ ప్యాస యామగాని నాకు వాళ్ళిచ్చేవి 50 రూ. అని వాళ్ళకేం తెలుసు—ఎట్లరా భగవంతుడా అని వాణ్ణి వేరే సంభాషణలలో దింపుదామనుకున్నాను. పెరట్లో గట్టిగా మాటలు వినిపిస్తున్నయ్.. పనిమనిషితో గాబోలు లలిత మాట్లాడుతోంది.

"సినిమా సినిమా అని ఎప్పుడు అడిగినా ఒద్దంటారు. దేవుడే కళ్ళనున్నాడో ఈవాళ ఒప్పుకున్నారు— అయినా నా ఖర్మంకాల — ఇప్పుడే వాకటుండాలా.. వెళ్ళమ్మా వెళ్ళి అయన్తో హోటలు కెళ్లి కారేజీల్లు పట్రావాలి అని సంగతంతా చెప్పు—అంచెంబూ నీళ్లు—యిలా తగలెయ్యి" అంది.

నా హృదయం సంతోషంతో విప్పారింది. మా వాడికి కత్తివాటున నెత్తురుచుక్కలేదు. వాడి ఆలోచన అంతా భగ్నమయిపోయింది.

"మరి ఎదో చూసిపోదామని వొచ్చానురా. వెళ్తాను అంతా నింపాదిగా వున్నారా—" అన్నాడు.

"మంచిదిరా—చాలకాలం అయింది చూసి— అసలు నేనే వద్దామనుకుంటున్నాను మీ వూరు. వెళ్లేక అందరిక్షేమం వ్రాయరా" అన్నాను. వాడి వెనకాల పెద్దసంసారం వున్నట్టు.

వాడు కాళ్లీడ్చుకుంటూ వెళ్ళిపోయాడు.

తెల్లటిచీర ధరించి, మల్లెపువ్వులు పెట్టుకొని, సెంటు విరజిమ్ముకుంటూ లలితవచ్చి "రండి సినీమాకు టైమయింది.గొప్పస్నేహితుడే దొరికాడు. వాణ్ణి పంపించేటప్పటికి నా తాతలు దిగివచ్చారు. అంటూ తలుపులుకు తాళాలు వెయ్యడం మొదలెట్టింది. పెరట్లో పనిమనిషి ఒకటే నవ్వు.

పాపం, నిరాశతో వెళ్ళిపోయిన బాల్యస్నేహితునిపై జాలి, మా ఆవిడ తెలివికి, సమయస్ఫూర్తికి సంతోషమూ గలిగాయి. విధిలేక సినిమాకు బయల్దేరేను మా ఆవిడతో—

---

**మాష్టరు : పాఠంరాని వాళ్ళందర్నీ నుంచోమంటే నువ్వు వంగున్నావేమిరా ?**
**శిష్యుడు : నాకు సగంవరకూ వచ్చిందండి అంచేత సగమే నుంచున్నాను. —'ప్రాణ్'**